తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
02.04.2024 | పేజీలు : 08



# పదేళ్లు అధికారంలో ఉండి ఏం ఒరగబెట్టారు?

- బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఏనాడు రైతుకు నష్టపరిహారం ఇచ్చారు?
- పార్లమెంట్ ఎన్నికల తరుణంలో రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్న కెసిఆర్
- చివరి పంటవరకు నీరు అందిస్తాం .. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం
- కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వంద రోజుల్లో హామీలు నెరవేర్చాం : మంత్రి శ్రీధర్ బాబు



**పెద్దపల్లి ఏప్రిల్ 1( జనంసాక్షి):** పెద్దపల్లి పట్టణంలోని ఆర్కే గార్డెన్లో సోమవారం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, శాసనసభ వ్యవహారాలు,కాంగ్రెస్ పార్టీ జాతీయ మెనూ పేస్టో చైర్మన్ , దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరై మాట్లాడుతూ ఈ రోజు రైతులు పడుతున్న బాధ అప్పటి బిఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం టిఆర్ఎస్ ఆధినేత కెసిఆర్ వారి మంత్రి మండలి ప్రధాన కారకులు. అనాలోచిత నిర్ణయాలు, ఇష్టారాజ్యంగా అడ్డగోలుగా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడంతో రైతుల పరిస్థితి ఈ విధంగా ఉంది ఉన్నారు. 10 సంవత్సరాల కాలం పాటు మీరు ప్రభుత్వంలో ఉన్నారు వారు చేపట్టిన అనేక పాలసీ విధానాల్లో సమస్యలున్నాయి పది సంవత్సరాల్లో పదవిలో ఉండి అప్పుడు ఏమి చేయలేని బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిన్న రైతులను ఓదార్చే రైతుల కష్టాలను తెలుసుకునే అంశంలో ఆరు బయటకు పోయారు. సంతోషంగా ఉంది భూగర్భ జలాలు అడుగంటున్న తరుణంలో కాలువలు లేని చోట బావులు లేని చోట వాటిలో నీరు లేని కాడ వెళ్లి మొసలి కన్నీరు కార్చారని రైతు సంక్షేమం వచ్చినప్పుడు రైతుకు ఇబ్బంది వచ్చినప్పుడు వడగండ్ల వర్షాలు పడ్డప్పుడు ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఏరోజైనా రైతు పరిస్థితి చూశారా అని ప్రశ్నించారు? అనేక జిల్లాలలో రైతులు పంట పండించిన పంటలు నష్టపోతే ఏ ఒక్క రైతుకు పంట నష్ట పరిహారం ఇచ్చారా అన్నారు. 2019లో రైతుకు నష్టం జరిగితే రైతులకు నష్టపరిహారం ఇచ్చారా. రైతుల విషయంలో వారికి మాట్లాడే నైతిక హక్కు లేదు 8 సంవత్సరాల వరకు వారి విధాన పరమైన లోపాల వల్ల లక్ష రూపాయలు రుణం మాఫీ చేస్తామని రైతులను నమ్మించి మోసం చేశారని బ్యాంకరులు వడ్డీకి వడ్డీ చక్ర వడ్డీ వేసి కనీసం రెన్యువల్ చేసుకోకుండా మోసపోయారని. మొన్న

మిగతా 2లో..



# కెసిఆర్ కరీంనగర్ రైతు భరోసాను విజయవంతం చేయండి

- 100 రోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతుల ఆత్మహత్యలు
- గ్యారంటీలు అమలు చేయాలని అరుణ నియోజకవర్గ కేంద్రాల్లో ఆందోళనలు
- రుణమాఫీ చేసి ఎకరాకు రూ.15వేల పరిహారం చెల్లించే వరకు ఆందోళనలు
- పదవి వ్యామోహంతోనే పార్టీ మారిన కేకే, కడియం
- పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలి
- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్

**హుజూరాబాద్(జనంసాక్షి):** ఈ నెల 5న కరీంనగర్ కు టిఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతన్నకు బాసటగా రానున్నారని, దీనిని విజయ వంతం చేసేందుకు ప్రతి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కెసిఆర్ పర్యటనను విజయవంతం చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం హుజూరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 100 రోజుల్లో ఆరు గ్యారెంటీ ల అమలు చేస్తామని చెప్పి ఏ ఒక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలుపరచలేకపోయిందని ఆయన ఆరోపించారు. వంద రోజుల్లో 200 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడంతో బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ను కలచి వేసిందని అందుకే రైతులకు భరోసా

మిగతా 2లో..



# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు నిర్వహించాలి

**వెదురుగట్టలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన కలెక్టర్ పమేలా సత్పతి**

**చొప్పదండి, ఏప్రిల్ 01 (జనం సాక్షి):** రైతులకు ఇబ్బందులు కలుగకుండా వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. సోమవారం చొప్పదండి మండలం వెదురుగట్టలో శ్రీరామ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ధాన్యం తేమ శాతాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు యాసంగి ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. వరి పంట దాదాపు కోతకు వచ్చిందని, కోసిన వెంటనే తేమ శాతాన్ని సరి చూసుకొని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు

మిగతా 2లో..

# సాగునీరు అందించండి

**రైతుల ఆందోళన**

**శంకరపట్నం(జనంసాక్షి):** సాగునీరు లేక రైతులు అల్లాడుతున్నారు. వేసిన పంటలు ఎండిపోతున్నాయని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఏనుగుల అనిల్ అధికారులను కోరారు. సోమవారం బిజెపి పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అధికారులకు ప్రజా సమస్యలపై ఓ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అనిల్

మిగతా 2లో..





# ఎన్నికల అధికారులు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలి

**కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):ఎన్నికల చట్టాలు, నిబంధనలపై ఎన్నికల అధికారులు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణకు కలెక్టర్ హాజరై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు స్వేచ్ఛగా,జరిగే విధంగా ప్రెసైడింగ్ అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని తెలిపారు. ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ను తమ నియోజకవర్గంలో నుంచి తప్పనిసరిగా పొందాలని సూచించారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ అందించే విధంగా ఫారం 12 లను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది సమర్పిం చిన ఆప్షన్ లో ప్రకారం తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. దీనికి సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని చెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాల్లో మే 4 నుంచి మే 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు స్వీకరిస్తారని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి


మిగతా 2లో..



## నేడు సర్వాయి పాపన్న వర్ధంతి

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :**
సోమవారం స్థానిక కరీంనగర్ ప్రెస్ భవన్ లో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు కలర్ సత్తన్న గౌడ్ మాట్లాడుతూ... నేడు ఉదయం 9 గంటలకు అలుగునూర్ బ్రిడ్జి పై ఉన్న సర్వాయి పాపన్న విగ్రహం వద్ద 314 వర్ధంతి సభ నిర్వహించబడును. బహుజనులు అందరు, గౌడ కుల బాంధవులు పాల్గొని ఈ వర్ధంతి సభను విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాల వద్ద వర్ధంతి సభలను నిర్వహించాలని విగ్రహాలు లేని చోట ఫోటోలు పెట్టీ వర్ధంతి సభను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్వే పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి పరశురాం గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు పిల్లి మహేష్ గౌడ్, రాష్ట్రయూత్ ప్రధాన కార్యదర్శి గొడిసెల రమేష్ గౌడ్, గొడిశల సతీశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యాలలో పాల్గొన్న షిండే



**బిచ్కుంద ఏప్రిల్ (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని బిచ్కుంద మండలం గల వాజిద్నగర్ గ్రామంలో సోమవారం నాడు జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పలు చోట్ల శుభకార్యాలలో పాల్గొన్నారు. గృహప్రవేశంలో మరియు అదే గ్రామంలో జరిగిన పెళ్లిలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు బస్వరాజు పటేల్, సాయిలు, లక్ష్మి నారాయణ మరియు మారుతి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయానికి విజ్ఞాన జ్యోతి విద్యార్థి ఎంపిక

**కమ్మర్పల్లిఏప్రిల్ 01(జనంసాక్షి)**
జవహర్ నవోదయ విద్యాలయానికి విజ్ఞాన జ్యోతి పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న పాలేపు లోక్షిత్ కన్నా ఆరవ తరగతి అడ్మిషన్ కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్షలో అడ్మిషన్ పొంది నిజంసాగర్ లో సీటు సాధించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ గుండోజి దేవేందర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల యాజమాన్యం మెమొంటో ,శాలువాతో సత్కరించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే. సౌమ్య, ఐదవ తరగతి ఉపాధ్యాయురాలు జి.సరిత ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# అవిశ్వాసం నెగ్గిన ఎంపీపీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం బిఆర్ఎస్ పార్టీ ఎంపీపీ సోమవారం అవిశ్వాసం నెగ్గారు. ఈ సందర్భంగా రామారెడ్డి మండల ఎంపీపీ నారెడ్డి దశరథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ, రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుచేసి, కొత్త జిల్లాలు, కొత్త మండలాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రామారెడ్డి కొత్త మండలం ఏర్పడంతో తొలి ఎంపీపీగా నా రెడ్డి దశరథ్ రెడ్డి గెలవడం జరిగిందన్నారు. మాజీ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్,కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సాకారంతో మండల నాయకుల సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కొంతమంది ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీలో చేరి నా పైన అవిశ్వాసం పేట్టడం జరిగిందని, మా ఎంపిటిసిలకు వాస్తవాలు చెప్పితే గతంలో ఉద్యమాలు చేసిన వ్యక్తని గ్రహించి నాకు రామారెడ్డి మండల



ఎంపీటీసీలు మద్దతు తెలిపినం దుకు వారికి కూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. దీనికి సహకరించిన వివిధ గ్రామాల సర్పంచులకు నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఏదేమైనా ఆధర్మం పైన ధర్మం గెలిచిన విజయం, ఈ అవిశ్వాసం పైన నేను నేగ్గినందుకు కాంగ్రెస్ పార్టీకి ఇది ఒక్క చెంప పెట్టు లాగా అయిందని అన్నారు, కాంగ్రెస్ పార్టీ అని అబద్ధాలు మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగిందని , ఇట్టి విషయాన్ని ప్రజలు గ్రహిస్తున్నారని , త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల అధికారులు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలి

సంబంధించి వివరాలను 11 సీ లో పొందపరచాలని చెప్పారు. ఫారం 12 పోస్టల్ బ్యాలెట్ అందనివారు సంబంధిత ఏఆర్ఓకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఉద్యోగి ఓటు ఎక్కడ ఉంటే అక్కడే ఓటు వేసుకుని తమ హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు, మాకు పోల్ నిర్వహించడం, ఈవీఎం, వివి ప్యాట్ , డ్రాఫ్ట్ బాక్స్ నుంచి మాక్ పోల్ స్లిప్పులను తీసివేయడం, వివి ప్యాడ్ మాపోల్ పింక్ పేపర్ స్లిప్పులను వెనుక వైపు స్టాంపు చేసిన తర్వాత నలుపు కవర్లో సీల్ చేసే విధానం పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. శిక్షణలో మాస్టర్ ట్రైనరులు పాల్గొన్నారు.

## సాగునీరు అందించండి

మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు రైతులకు ఇచ్చిన హామీలను నేటిని నెరవేర్చడం లేదని రైతులు ఆరుగాలము కష్టపడి పంటలు సాగు చేస్తే సాగునీ రంధక విద్యుత్తు సరఫరా సక్రమంగా లేకపోవడంతో వేసిన పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అందుకు అధికారులు ప్రజల పక్షాన నిలబడాలని రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపుమేరకు శంకరపట్నం మండలం తాసిల్దార్ జోగినపల్లి అనుపమరావుకు సమస్యల

పరిష్కారం కోసం ప్రత్యేక చొరవలు తీసుకొని సమస్యలు పరిష్కరించాలని, రైతులకు వేసిన పంటలు ఎండకుండ ఎస్సారెస్పీ ద్వారా సాగునీరు అందించి, మద్దతు ధర ,బోనస్ అందజేయాలని, వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు జంగా జైపాల్, మండలం ప్రధాన కార్యదర్శులు దాసారపు నరేందర్,కొయ్యడ అశోక్,మండల దళిత మోర్చా అధ్యక్షులు కనకం సాగర్, ఓ బి సి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నిమ్మశెట్టి సంపత్,సీనియర్ నాయకులు దొంగల రాములు,ఎల్కపల్లి సంపత్,పల్లె శివా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

తరలించాలని పేర్కొన్నారు. ఈ కేంద్రాల్లోనే రైతులకు మద్దతు అందుతుందని పేర్కొన్నారు. ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు. నాణ్యత తో తీసుకువస్తేనే ధాన్యానికి మంచి ధర లభిస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, డీసీఎస్ఓ గౌరీ శంకర్, సివిల్ సప్లై డిఎం రజనీకాంత్, అదనపు డిఆర్డిఓ సునీత, డిపిఎం ప్రవీణ్, ఏపీఎం నర్మదా, మండల వ్యవసాయ అధికారి వంశీ, సివిల్ సప్లైస్ డీటీలు ఉషా, కమలేశ్, అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కరీంనగర్ రైతు భరోసాను విజయవంతం చేయండి

ఇచ్చేందుకు జిల్లాల పర్యటన చేపట్టారన్నారు. అందులో భాగంగా ఈనెల ఐదున కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల పర్యటనకు కేసిఆర్ రానున్నారని కెసిఆర్ రైతు భరోసాకు యావత్ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు రైతులు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో విపత్తులు వచ్చి పంట నష్టం పోతే ఎకరాకు పదివేల రూపాయల నష్టపరిచారని ఇచ్చిన కేసీఆర్ నేడు ప్రభుత్వ దుశ్చర్యతో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కెసిఆర్ పాల ల్లో అమలుపరిచిన ప్రతి సంక్షేమ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం యధా విధిగా అమలు చేయాలని లేని పక్షంలో టిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాల కోసం ఆందోళనలు చేపట్టాల్సి వస్తుం దని హెచ్చరించారు. కాంగ్రెస్ హామీలు అమలు చేయకపోతే అడుగ డుగునా నిలదీస్తామన్నారు. కరీంన గర్ జిల్లా అభివృద్ధి గత మాజీ ఎంపీ, బిఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి

వినోద్ కుమార్ తోనే సాధ్యమైందని అందుకే పార్లమెంటు పరిధిలోని ఓటర్లు తిరిగి వినోద్ కుమార్ ను ఎంపీగా గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మార్పు పేరుతో ఓటర్లను మభ్యపెట్టి గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎలాంటి మార్పు లేకపోగా రైతుల, ప్రజల పాలిట శనిల దాపురించిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 6న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గ కేంద్రం లో ఆందోళనలు చేపట్టడం జరుగుతుందని రైతులు, ప్రజలు, టిఆర్ఎస్ పార్టీ అభిమానులు నియోజకవర్గ కేంద్రంలో చేపట్టే ఆందోళన కార్యక్రమాలలో స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారుపార్టీ మండల అధ్యక్షుడు సంగెం ఐలయ్య,కౌన్సిలర్లు కల్లేపల్లి రమాదేవి, కేసిరెడ్డి లావణ్య, ముక్క రమేష్, ఎం కొండల్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ఇరుమల్ల సురేందర్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జ్ తులసి లక్ష్మణమూర్తి, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తుల సమ్మయ్య, బొంగుని శ్రీనివాస్ గౌడ్, పోచంపల్లి సదయ్య, సమ్మిరెడ్డి, ఎం శ్రీనివాస్, భాస్కర్ చారి, మోరే మధు, తోగరు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

### ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ ముసిపట్ల రేణుకా తిరుపతి రెడ్డి

**వీణవంక ఏప్రిల్ 1(జనంసాక్షి)**
వీణవంక మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన గ్రామ గౌడ కులస్తుల కుల దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా గౌడ కులస్తులు కన్నుల పండుగా వేద పండితుల మంత్రోత్సవల మధ్య మహిళలు రేణుక ఎల్లమ్మ కు మంగళహారతుతో అందిస్తూ గ్రామ ప్రజలు హిందూ సంప్రదాయాలను అనుసరిస్తూ దైవ సంకల్పంతో గోత్రనామాలుస్మరిస్తూ ఎల్లమ్మ తల్లి విగ్రహ మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో పూజార్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవాలలో భాగంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి. మాజీ సర్పంచ్ గాలేటి జ్యోతి సురేందర్ రెడ్డి. మూసి పట్ల తిరుపతి రెడ్డి. రెడ్డి సంఘం నాయకుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్ల కొండల్ రెడ్డి. ఆలయ కమిటీ అధ్యక్షుడు పూదరి వీరేశం గౌడ్. ఉపాధ్యక్షులు పూదరి శ్రీనివాస్ గౌడ్. ఆలయ కమిటీ సభ్యులు గౌడ కుల బాంధవులు గ్రామస్తులు. ఎడెల్లి మల్లారెడ్డి. అశోక్ రెడ్డి. సంపత్ రెడ్డి. పూదరి సమ్మయ్య తోపాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు

## గూడెంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డిఆర్డిఓ పిడి శేషాద్రి



**ముస్తాబాద్ ఏప్రిల్ 01(జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల గూడెం గ్రామంలో శ్రీ వీరాంజనేయ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించారు రాజన్న సిరిసిల్ల జిల్లా డిఆర్డిఓ పీడీ శేషాద్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు సమయపాలన పాటిస్తూ ఆరుగాలాలు పండించిన పంటను దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు. ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని విక్రయించాలి. ప్రభుత్వ అధికారులు కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి రైతు ధాన్యాన్ని వరుస క్రమంలో కొనుగోలు చేయడం జరుగుతుంది కొనుగోలు చేసిన వెంటనే మీయొక్క డబ్బులు మీ యొక్క అకౌంట్ నెంబర్ కు జమ చేయడం జరుగుతుంది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది అన్నారు. జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల ఎంపీడీవో భాస్కర్ శర్మ , ఐకేపీ మార్కెటింగ్ డిపిఎం పాపారావు , ఏపీఎం దేవరాజు , మార్కెటింగ్ ఎపిఎం శ్రీనివాస్, సిసి వి పద్మ, లక్ష్మణ్, శోభన్,పీడీ సీసీ శ్రీకాంత్, శుభోదయ మండల సమైక్య అధ్యక్ష కార్యదర్శులు, మరియు గూడెం గ్రామంలోని శ్రీ వీరాంజనేయ వివో, శ్రీ వెంకటేశ్వర వివో, శ్రీ రాజరాజేశ్వర వివో, శ్రీ రేణుకమాత గ్రామైక్య సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, వివో ఏ లు, రైతులు,మహిళలు, హమాలీలు, పాల్గొనడం జరిగింది.

## కటిక సేవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**హుజూరాబాద్, ఏప్రిల్ 1 (జనంసాక్షి)** హుజూరాబాద్ పట్టణ కటిక సేవ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏక్రగీవంగా ఎన్నుకున్నారు. సోమవారం పట్టణంలోని కటిక సేవ సంఘం సభ్యులంతా సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా కోయల్ కార్ రమేష్, అధ్యక్షులుగా మిర్యాలకార్ చందాజీ, ఉపాధ్యక్షులుగా కోయల్ కార్ దుర్గాజీ, కార్యదర్శిగా కోయల్ కార్ బాలాజీ, సంయుక్త కార్యదర్శిగా రావులకార్ యాదగిరి, కోశాధికారిగా కోయల్ కార్ శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా జమాల్పూర్ అనిల్, కోయల్ కార్ సాయిరాంలతో పాటు ముఖ్య సలహదారులుగా కోయల్ కార్ శ్రీనివాస్, గోగికారి తుక్కాజీ, జమాల్ పూర్ సంతోష్, ఆన్ కార్ రమేష్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

### వేములవాడ డి.ఎస్.పి నాగేంద్ర చారి




**వేములవాడ గ్రామీణం, ఏప్రిల్ 1 (జనంసాక్షి):** త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పార్టీ నాయకులు ఒకరిపై ఒకరు భేదాభిప్రాయాలకు పోకుండా ఎన్నికలు ప్రశాంత వాతావర ణంలో జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని వేములవాడ డి.ఎస్.పి నాగేంద్ర చారి పేర్కొన్నారు. వేములవాడ గ్రామీణ మండల వివిధ పార్టీలకు చెందిన నాయకులతో సోమవారం గ్రామీణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎన్నికల అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరూ కూడా ఇతర పార్టీలు, నాయకుల గురించి కానీ సోషల్ మీడియా వేదికగా అభ్యంత్రకర పోస్టులు చేయకూడదని, ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి ఎన్నికల నియమాలను పాటించాలన్నారు. చట్టపరిది దాటితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని, భవిష్య త్తులో ఇలాంటి కేసుల వల్ల ఇబ్బందులకు గురి కావలసి వస్తుందని సూచించారు. ప్రతి ఒక్కరు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవడం లో అందరూ సహకరి ంచాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ సీఐ ఎస్సై మారుతి, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ తహసిల్దార్ కు వినతి



**వేములవాడ గ్రామీణం, ఏప్రిల్ 1 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు లకు ఇచ్చిన హామీ లను వెంటనే నెరవేర్చాలంటూ బిజెపి గ్రామీణ అధ్యక్షుడు జక్కుల తిరుపతి ఆధ్వర్యంలో సోమ వారం గ్రామీణ తహాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. బిజెపి జాతీయ ప్రధాన కార్య దర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ పిలుపుమేరకు రైతుల పక్షాన ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ, కౌలు రైతులకు పదిహేను వేల రూపాయలు, వంట నష్టపోయిన రైతులకు 10,000 ఇస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం ఏర్పడ్డాక వాటిని అమలు చేయడం మరిచారన్నారు. ప్రభుత్వం 100 రోజుల పేరు మీద కాలయాపన చేస్తూ రైతులను నిర్లక్ష్యం చేస్తుందని పేర్కొన్నారు. ఎల్లంపల్లి ద్వారా నెల ముందస్తు నీళ్లు ఇస్తున్నామని ఆర్భాటం చేసి, ఒక్కరోజు విడుదల చేశారని విమర్శించారు. ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం రూ. 25 వేలు వెంటనే అందజే యాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఎలాంటి అవకతవకాలు లేకుండా చూడాలని ఎమ్మెల్యేను కోరడం జరుగుతుందన్నారు. లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని ఆయన ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండారంలో ఘనంగా భూలక్ష్మి శ్రీలక్ష్మి బొడ్రాయి ప్రతిష్టాపన



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలంలోని గుండారం గ్రామంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న పోచమ్మ కొలుపు ఉత్సవాల్లో భాగంగా సోమవారం భూలక్ష్మి శ్రీలక్ష్మి సహిత బొడ్రాయి ప్రతిష్ట వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేద మంత్రోత్సవాల మధ్య విగ్రహ ప్రతిష్టాపన కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు వారి బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు.

# రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోవాలి

### భారతీయ జనతా పార్టీ



**సైదాపూర్(జనం సాక్షి)ఏప్రిల్ 01:-** మండలంలోనీ రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారనీ ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర లభించడం లేదనీ మండల రెవెన్యూ పరిశీలకులు శరత్ గౌడ్కు వినతి పత్రం సమర్పించారు.మండలంలో కొన్ని చోట్ల సరైన సమయంలో సాగు నీరు వదలకపోవడంతో పంటలు ఎండిపోయాయనీ ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంట నష్టం జరిగిందనీ పంట నష్టం అంచనా వేసి ఎకరాకు రూ.10 వేలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇంతవరకు పరిహారం అందలేదనీ వెంటనే పరిహారం అందించి రైతులకు ఉపశమనం కలిగించాలని బీజేపీ మండల పార్టీ పక్షాన కోరుతున్నాం. ఒక్క ఎకరాకు రూ.20 నుండి రూ.30 వేల వరకు పెట్టుబడి ఖర్చులవుతున్నందున ప్రభుత్వం ప్రకటించిన రూ.10 వేల పరిహారం రైతులకు ఏమాత్రం సరిపోదనీ కాబట్టి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ మండల శాఖ పక్షాన కోరుతున్నాం.అట్లాగే యాసంగి సీజన్ వడ్ల కొనుగోళ్లు ప్రారంభ మైనందున తక్షణమే పూర్తి స్థాయిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతోపాటు క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించాలనీ ఇతర పంటలకు సైతం బోనస్ అందించాలనీ ప్రతి ఏటా తాలు, తేమ, తరుగు పేరుతో క్వింటాలుకు 4 నుండి 6 కిలోల చొప్పున రైతులు నష్టపోతున్నారనీ మిల్లర్లతో సంబంధం లేకుండా వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినందున వెంటనే ఆ మేరకు కొనుగోళ్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.అట్లాగే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ రైతు భరోసా కింద రైతులతోపాటు కౌలు రైతులుకు ఎకరాకు రూ.15 వేలు, భూమి లేని వ్యవసాయ కూలీలలకు రూ.12 వేలు ఇవ్వాలనీ రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలనీ మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకానక్ని వ్యవసాయ పంటలకు అనుసంధానం చేయాలనీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు కమిషన్ ను ఏర్పాటు చేయాలనీ సమగ్ర పంటల బీమా అమలు చేసి రైతులతోపాటు రైతు కూలీలు, భూమిలేని రైతులకు సైతం బీమా పథకాన్ని వర్తింపజేయాలనీ కొత్త సాగు విధానంతోపాటు పంటల సమగ్ర ప్రణాళికను విడుదల చేయాలి. పై అంశాలను గౌరవ జిల్లా కలెక్టర్, గౌరవ ముఖ్యమంత్రి వర్యుల ద్రుష్టికి తీసుకెళ్లి తక్షణమే అమలయ్యేలా చూడాలని, కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి బిజెపి జిల్లా కార్యదర్శి వీరమల్ల రవీందర్ రెడ్డి, వివిధ మోర్చాలఅధ్యక్షులుసంధుపటఒజ్జేకిరణ్,రాజుతదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతుకు ఏకరానికి 20, వేయిలు ఇవ్వాలని బిజెపి డిమాండ్



**ముస్తాబాద ఏప్రిల్ 01 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు మెరుగు అంజ గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం రైతులపై చూపుతున్న వివక్ష గురించి తాసిల్దార్ కార్యాలయంలో .వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు అంజ గౌడ్ మాట్లాడుతూ. వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు ఎకరాకు 20వేల రూపాయల చొప్పున తక్షణమే ఇవ్వాలి. వంద రోజులలోపు 2 లక్షల రుణమాఫీ చేస్తా అని ఇప్పటివరకు చేయలేదు వెంటనే దీన్ని అమలుపరచాలి రాష్ట్ర ప్రభుత్వం. రైతు భరోసా కింద ఒక ఎకరాకు 15000 ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదు దీనిని వెంటనే అమలుపరచాలి రాష్ట్ర ముఖ్యమంత్రి . 500 రూపాయలు బోనస్ ఇస్తానని చెప్పి ఇప్పటి వరకు దాన్ని అమలుపరచలేదు.ఐకెపి సెంటర్లను ఏర్పాటు చేసి తరుగు తీయకుండా కొనుగోలు చేసే ఏర్పాటు చేయాలి ప్రభుత్వ అధికారులు. పసలు బీమాను అమలు అయ్యేటట్టు చేయాలి ప్రభుత్వ . ఎండిపోతున్న పంటలకు సాగునూరు అందేలా ఏర్పాట్లు చేయాలి. రైతులకు సబ్సిడీపై విత్తనాలను అందేటట్టు ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలి.వడగండ్ల వానకు నష్టపోయిన మామిడి రైతులకు ఎకరాకు లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలి అని భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల పక్షాన డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి అధికార ప్రతినిధ మల్లారపు సంతోష్ రెడ్డి. బిజెపి పట్టణ అధ్యక్షులు మెంగని మహదర్. సౌల క్రాంతి. వరి వెంకటేష్. కోల కృష్ణ. చిట్లేని శ్రీనివాసరావు. ఏళ్ల గిరి. కరెడ్ల రమేష్ రెడ్డి. మీస శీను. మీస శంకరయ్య. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన కాంగ్రెస్ నాయకులు

మంథని, (జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో నేషనల్ కమిటీ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు ని సోమవారం హైదరాబాద్ ఆదర్శనగర్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యదర్శి పేరవేన లింగయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు కొడుదుల రాము, ఇందారపు అనిల్ లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.



## తోటి మిత్రులు మిత్రునికి ఆర్థిక సాయం



**ముస్తాబాద్ ఏప్రిల్ 01 ( జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వి ద్యార్థులు 1991, 92, సంవత్సరంలో చదువు కున్న విద్యార్థులు, అప్ప టి జ్ఞాపకాలు మరువలేక , అప్పటి మిత్రులు ఇప్పుడు లేకపోయేసరికి జ్ఞాపకాలను గుర్తు చేస ఎకుంటూ ఇద్దరు మిత్రులు అకస్మాత్తుగా మృతి చెందడం జరిగింది, బట్టు నగేష్, ధనుకుల స్వామి కుటుంబాలకు ఒక్కొక్కరికి 5000, రూపాయలు ఆర్థిక సాయం అందించిన మిత్రు బృందం, ఏళ్ల బాల్ రెడ్డి, దొంత బాలరాజు, జనగామ శ్రీనివాస్, జనం సాక్షి రిపోర్టర్ చుంచు బాబు, చందనం రాజు, వేముల వెంకటస్వామి, కుంభాల యాదగిరి రెడ్డి, మిరుదొడ్డి అన్నమయ్య, ఎండి మునాఫ్, మింగన్ మహేందర్, బాల్సాని శ్రీనివాస్ గౌడ్, సుంచు బాలయ్య ఆర్థిక సాయం అందించారు

## ఆక్స్ఫర్డ్ పాఠశాలలో అవార్డుల ప్రధానోత్సవం




**ఆర్మూర్,ఏప్రిల్ 1 ( జనం సాక్షి):**ఆర్మూర్ పట్టణ శివారులోని గాంధీ నగర్ లో గల ఆక్స్ఫర్డ్ పాఠశాలలో సోమవారం రోజున ఘనంగా విద్యార్థుల అవార్డుల ప్రధానో త్సవం నిర్వహిం చారు.ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రాంతఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల సమన్వయకర్త అయిన టువంటి ఉల్లెంగ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదివితే తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని ఆయన అన్నారు. బట్టీ విధానాన్ని పక్కనపెట్టి నూతన విద్యా విధానానికి అనుగుణంగా చదివితే జాతీయస్థాయిలో పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపగలరని విద్యార్థులకు సూచించారు. . ఇట్టి కార్యక్రమం లో భాగంగా భాగంగా పాఠశాల కరస్పాండెంట్ మానస గణేష్ గారు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖా భివృద్ధికి మా యాజమాన్యం ఎల్లవేళలా కృషి చేస్తామని అన్నారు. తనంతరం పాఠశాల పరిపాలనాధికారి పద్మ మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పినటువంటిది తూచా తప్పకుండా పాటించి చదువుతోపాటు సంస్కారాన్ని పెంచుకొని సమాజంలో గొప్ప పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.ఈ విద్యా సంవత్సరంలో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా అవార్డులను ప్రధానం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న రామారావు

మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం బీ.ఆర్.ఎస్ జిల్లా నాయకులు ఇనగంటి రామారావు రేణుక ఎల్లమ్మ దేవిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా గౌడ కుల పెద్దలకు శాలువాలు కప్పి ఆత్మీయ సత్కారం చేశారు.



## రాముడి కల్యాణం కోసం తలంబ్రాలను ఓలిచిన మహిళలు



**యైటింక్లయిన్ కాలనీ ఏఫ్రిల్ 01 (జనంసాక్షి) :** పట్టణములోని శ్రీ విశ్వకర్మ శివాలయంలో ఆలయ అధ్యక్షుడు నాగులమల్యాల రాజ మౌళిచార్యులు, ఆలయ అర్చ కులు శ్రీనివాసాచార్యుల ఆధ్వ ర్యంలో కాలనికి చెందిన కో లాటం మహిళలు సోమ వా రం ఆలయంలో వడ్లను లి చారు. ఈ సందర్భంగా మహిళలు శ్రీరామ శ్రీరామ నామస్మరణం చేసుకుంటు ఈ కోటీ తలంబ్రాలను భద్రాద్రిలో జరిగే సీతారాముల వారి కళ్యాణం కొరకు ఓలువడం జరిగిందని తెలిపారు. ఈ వడ్లను రామదాసు తిరుపతి అన్నయ్య ఎంతో భక్తి శ్రద్దలతో తన పొలంలో పండించి గత 3 సంవత్సరాలనుండి పంపుతున్నారని తెలిపారు. ఈ వడ్లను ఓలువడం మా పూర్వజన్మ సుకృతంమని భావిస్తున్నామన్నారు. ఆనంతరం ఓలిచిన బియ్యంతో శ్రీరామా పేరును రాసారు. ఈ కార్యక్రమంలో తితిదేపా సభ్యుడు సదానందం, మహిళలు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో రంగంలోకి దిగిన ఎస్సారెస్పీ ఎస్ఈ

### కుమ్మరి కుంట వద్ద మూసిన గేట్లను తెరిచి గుండారం రిజర్వాయర్ కు నీరు విడుదల



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ ప్రాంతంలో చేతికందే దశలో వరి పంట సాగునీరు అందక ఎండిపోతున్న ఎస్సారెస్పీ చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు అందించడం కోసం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు నీటిపారుదల శాఖ జిల్లా ఎస్ ఈ సత్య చంద్ర రంగంలోకి దిగారు. మంథని నియోజక వర్గంలోని గుండారంకు వచ్చే కెనాల్ వాటర్ రాకుండా ధర్మారం మండలం కుమ్మరి కుంట వద్ద అక్కడి రైతులు గేట్లను మూసివేసి నీటిని మళ్లించకు పోతుండగా మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలు మేరకు నీటిపారుదల శాఖ జిల్లా ఎస్ ఈ సత్య చంద్ర సోమవారం ఇరిగేషన్ శాఖ అధికారులను తీసుకొని వెళ్లి మూసివేసిన కెనాల్ గేట్లను ఎక్కడికి తెరిపించారు. వీరికి తోడుగా మంథని ప్రాంతానికి నీరు రాకుండా తెరిచిన గేట్లను మూసివేస్తూ అక్కడి రైతులకు సర్ది చెప్పుతూ అర్ధరాత్రి సైతం కెనాల్ కాల్వ చుట్టూ తిరుగుతూ గుండారం రిజర్వాయర్ కు నీరు వచ్చేంతవరకు మంథని ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ వంతు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, రామగిరి మండల ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్, ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, రామగిరి మండల ప్రచార కమిటీ చైర్మన్ ముత్యాల శ్రీనివాస్, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్-టీఎస్ నూతన నియామకాలు

### పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ గా కొట్టెపల్లి దుర్గాప్రసాద్




**పెద్దపల్లి,ఏప్రిల్ 01:( జనం సాక్షి )**రాష్ట్ర స్థాయి ఎమ్మార్పీఎస్ -టీఎస్ రాష్ట్ర కమిటీ సమావేశం హైదరాబాద్ లో రాష్ట్ర అద్యక్షుడు మేడి పాపయ్య అద్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లాకు చెందిన పలువురు సీనియర్ నాయకులను రాష్ట్ర,జిల్లా కమిటీల్లో నియామకం చేశారు. ఎమ్మార్పీఎస్-టీఎస్ రాష్ట్ర ఉపాద్యక్షులుగా కన్నూరి బాబు,పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ గా కొట్టెపల్లి దుర్గాప్రసాద్,మంథని నియోజకవర్గం ఇంచార్జిగా కొయ్యల మొండి ని నియమించినట్లు రాష్ట్ర అద్యక్షుడు మేడి పాపయ్య ప్రకటించారు.ఈ మేరకు సోమవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతనంగా నియమింపబడ్డ వారికి రాష్ట్ర అద్యక్షుడు పాపయ్య నియామక పత్రాలను అందజేశారు,ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అద్యక్షులు పెరుక నవీన్ మాదిగ,తదితరులు పాల్గోన్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్టాపన పూజలో పాల్గొన్న కొండూరి రవీందర్ రావు



**ముస్తాబాద్ ఏప్రిల్ 01 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలోశ్రీ మడేలేశ్వర స్వామి దేవాలయం.శ్రీ శోభకృత నామ సంవత్సరమడేలేశ్వరస్వామి సీతాలమ్మ గణపతి ఈదమ్మ ధ్వజస్తంభ .ప్రతిష్టాపన మహోత్సవ పూజ కార్యక్ర మానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహి ంచిన టేస్కాబ్ చైర్మన్ శ్రీ కొండూరు రవీందర్ రావు వారితో పాటు రాష్ట్ర రజక సంఘం అధ్యక్షులు అక్కిరాజు శ్రీనివాస్ . సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,మాజీ కోఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా తాడేపు ఎల్లం సుద్దాల దేవయ్య ,ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి , అధ్యక్షుడు శేరయ్య దీటీ నరసింహులు, బాబు. సింగపూర్ సత్తయ్య. పాల్గొన్నారు

## అక్రమ మట్టి తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**చందుర్తి(జనం సాక్షి):** మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులులేకుండా సోమ వారం మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టు కున్నట్లు ఎస్ఐ. సిహెచ్. శ్రీకాంత్ తెలిపారు.మండల కేంద్రానికి చెందిన పల్ల మహేష్ జాన్ డియర్ ట్రాక్టర్ లో ఎర్ర మట్టిని తరలిస్తుండగా పట్టుకుని ట్రాక్టర్ పై కేసు నమోదు చేసి తహసిల్దార్ కు పంపినట్లు తెలిపారు.

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు



**పెద్దపల్లి ఏప్రిల్ 01(జనం సాక్షి )**పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఎం.బి గార్డెన్స్ లో సోమవారం సాయంత్రం ముస్లిం సోదరులకు ప్రతి ఏటా నిర్వ హించే విధంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు .ఈ ఇఫ్తార్ విందులో పెద్ద పల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, మైనారిటీ సోదరులు, పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సంతకం ఫోర్జరీ చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**చందుర్తి( జనం సాక్షి):** మండలంలోని జోగాపూర్ గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి ఎర్రం కవిత సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ ముద్రలు ధ్రువపత్రమని కార్యదర్శి నిర్ధారించుకొని వెంకటేష్ పై కేసు నమోదు చేసినట్లు శ్రీకాంత్ తెలిపారు.

## ఈసీ మెంబర్ ను సన్మానించిన గాండ్ల మోహన్



మంథని, (జనంసాక్షి ) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట కు చెందిన న్యాయవాది ఇరుగురాల సంతోష్ గోదావరిఖని బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా గెలుపొందిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ సోమవారం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవ సంస్థ నాయకుడు లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ మల్యాల తిరుపతి, సంపత్ కుమార్, మాదాసు విజయ్ తదితరులు పాల్గొన్నారు.